# మనసా.. తుళ్ళిపడకే...

యన్నాకుల రమేష్

'జ్యోతిర్మయి' ఆడిటోరియంలో ఆర్ట్ ఎగ్జిబిషన్ జరుగుతుంది. పెయింటింగ్స్ అంటే ప్రాణంపెట్టే లాలిత్య ఫ్రెండ్స్‌తో కలిసి అక్కడకు వెళ్ళింది. అక్కడ ఎగ్జిబిట్ చేస్తున్న పెయింటింగ్స్‌లో జీవకళ పుట్టిపడేలా అత్యంత నైపుణ్యంతో తీర్చిదిద్దినట్లు చిత్రించబడిన 'విశాల్' పెయింటింగ్స్ లాలిత్యను అమితంగా ఆకట్టుకున్నాయి.

తన్మయత్వంతో ఆ పెయింటింగ్స్‌నే చూస్తూ వుండిపోయింది లాలిత్య. "ఫెంటాస్టిక్.. ఈ విశాల్ ఎవరోగాని.. ఎంత అద్భుతంగా గీసాడో చిత్రాలు..."! రసలాలసడోలలో తేలియాడుతూ.. తన్మయత్వ స్థితిలో తన మనసులోని భావాలను మాటల రూపంలో బయటకు వెళ్ళబుచ్చింది లాలిత్య.

"అంత బాగున్నాయా...?"

ఆమె వెనుక నుండి ఓ కంఠం అడిగింది.

"రియల్లీ.. ట్రెమండస్... ఈ విశాల్ ఎవరోగాని.. ఎదురుగావుంటే మనస్ఫూర్తిగా అభినందించాలని వుంది.."

"అంత గొప్పగా మెచ్చుకుంటున్నారు. మీరు ఆయన అభిమానా..?"

"ఔను.."

వెనుదిరిగిన లాలిత్య వులిక్కిపడింది.

ఎదురుగా

ఓ అందమయిన యువకుడు..

కొంటెగా నవ్వుతూ... విస్ఫారిత నేత్రాలతో చిలిపిగా చూస్తున్నాడు. అప్పుడు గమనించింది లాలిత్య..

వాని బ్లూ సూట్‌లో హుందాతనం వుట్టిపడుతూ హీ మాన్‌లా వున్న అతడ్ని చూడగానే ఆ హరిణేక్షణ వదనంలో వెన్నెల పువుల తళుకులు తొంగిచూసాయి.

తను యింతవరకూ మాట్లాడింది యితనితోనా..!!!

ఒకవంక ఆనందం. మరోవంక బిడియం...

మునిపెగ్గల లేమొగ్గలు రాలుస్తూ.. ముగ్ధలా నిలిచిపోయింది లాలిత్య.

ముగ్ధమనోహర రూపిణియైన ఆ మోహనాంగి వంక తన్మయత్వంతో చూసాడు విశాల్.

తొలిచూపులోనే ఆమె స్నిగ్ధసౌందర్యం అతని మదిలో అలజడి రేపింది.

అతని సుందరరూపం ఆమెను కూడా ఆకట్టుకుంది.

యిరువురి గుండెలలోనూ

అలజడి.

ఏదో తెలియని ఒరవడి..

"ఎదుట వుంటే అభినందించేదాన్ని అన్నారుగా... మరి.. తీరా ఎదుట నిలబడితే మాటలు రాని మూగబొమ్మలా వుండిపోయారేమిటి?"

నవ్వుతూ అడిగాడు విశాల్..

ఆమె మాట్లాడలేదు.

అదిరే అధరాల మీద చిరునవ్వు దివ్వెలు వెలిగిస్తూ... బెదిరే కాటుక కనుదోయితో చూసీ చూడనట్లు వాలు చూపుల బాణాలు విసురుతూ మౌనిలా వుండిపోయింది.

మాటలు మానేస్తే.. ఆ సౌందర్య ప్రతిమ తన

అతని కళ్ళలోని అయస్కాంత శక్తి ఆమెను అతనివైపు ఆకర్షిస్తుంది.

"మీరు చిత్రకారులను అభిమానిస్తారా...?"

ఆమె నేత్రద్వయంలోకి సూటిగా చూస్తూ ప్రశ్నించాడు.

ఆ ప్రశ్నకు జవాబుగా ఆమె ఎర్రని అధరాలు కొద్దిగా విచ్చుకున్నాయి.

గులాబీ మొగ్గలు వరుసగా పేర్చినట్లున్న ఆ అధరాల నడుమనుండి తొంగి చూసిన మల్లెమొగ్గల పలువరుస తళుక్కున మెరిసింది.

ముద్దమందారంలా వున్న చెక్కిలిమీద ఏర్పడిన చిన్ని నొక్కువంక తమకంతో చూసాడు విశాల్.

విశాలనేత్రాలకు కావలి కాస్తున్న కాటుక కనురెప్పలు అందంగా కదలాడాయి.

"మీ చిత్రాలలో కనిపించే నేర్పరితనాన్ని ఆరాధిస్తాను.."

క్రీగంట అతనికేసి చూసింది లాలిత్య.

అదేక్షణంలో అతను కూడా ఆమె కళ్ళలోకి చూసాడు.

యిరువురి చూపులు కలుసుకున్నాయి.

ఆమె చూపులలో కదలాడిన భావాలు అతన్ని ఆనంద పారవశ్యంలో తేలించాయి.

అతని కళ్ళలో ఆనందరేఖ మెరిసింది.

ఆమె కళ్ళలోకి అలాగే చూస్తూ అందంగా నవ్వాడు విశాల్.

అతని పెదవులపై విరిసిన ఆ నవ్వు ఆమె హృదయంపై పన్నీటిని చిలకరించింది.

"మీ పేరు...?"

నమ్రతగా అడిగాడు విశాల్..

"లాలిత్య..."

కంఠంలో మధురిమ లొలికి పోయింది.

"లవ్‌లీనేమ్... మీ రూపంలాగే.."

ఆదోలా చూసాడతను.

ఆ కళ్ళలోని ఆకర్షణకు ఆ మాటలలోని చొరవకు ఆమె హృదయం పులకాంకితమయింది.

ఆమె వదనం విలసితమయింది.

ఒక అందగాడు తన అందాన్ని మెచ్చుకుంటుంటే ఆమె అనుభవపూర్వా అనిర్వచనీయమైన ఆనందం కలిగింది.

కొన్ని క్షణాలు మౌనంగా వుండిపోయారిరువురు.

"మీ ఆటోగ్రాఫ్ ఒకటి కావాలి.." అడిగింది లాలిత్య.

"ఒకటి కాకపోతే వంద తీసుకోండి.."

నవ్వుతూ అన్నాడు విశాల్.

గబగబా హేండ్‌బ్యాగ్ వెదికింది లాలిత్య.

కాని.. ఆటోగ్రాఫ్ బుక్ కనిపించలేదు.

"ఓ్హ్.. బుక్ తీసుకురావడం మరచిపోయాను... యిప్పుడెలా..?!"

దీనంగా చూసింది.

అతను నవ్వాడు.

"యిదీ ఒకందుకు మంచిదేలెండి..." అన్నాడు.

"ఎందుకని?"

విస్మయంగా చూసింది లాలిత్య.

**యథాప్రకారం విశాల్ ఇంటికి వెళ్ళింది లాలిత్య. ఆమె వెళ్ళేసరికి తలుపులు మూసుకుని వున్నాయి. కాలింగ్ బెల్ నొక్కే ఉద్దేశంతో చేతిని ముందుకు చాపింది లాలిత్య. సరిగ్గా అదే క్షణంలో లోపలనుండి వినిపించిన మాటలు...**

తన ఫ్రెండ్స్ అంతా అప్పటికే చాలా దూరం వెళ్ళిపోయినట్లు.. తను వంటరిగా మిగిలినట్లు..

బెదిరే కళ్ళతో తడబాటుగా అతనికేసి చూసింది.

"మీరు..!"

విల్లులా వంగిన నన్నని కనుబొమలను దగ్గరకు చేరుస్తూ విస్మయంగా చూసింది.

"ఆ విశాల్‌ని నేనే.."

పెదవుల మీద చెదరని నవ్వుతో జవాబిచ్చాడతను.

ఎదుట నుండి ఎక్కడ వెళ్ళిపోతుందోనన్న భయంతో తనే చనువు తీసుకొని సంభాషణ సాగించాడు విశాల్.

తన కళ్ళముందునుండి ఆమె వెళ్ళిపోవడం అతనికి ఎంతమాత్రమూ యిష్టం లేదు.

అతని నేత్రాలు ఆ అందాల ఖనిని ఆపాదమస్తకం పరికించి చూస్తూ సౌందర్య రసాస్వాదన చేస్తున్నాయి.

ఆమె కూడా నిలుచున్న చోటునుండి కదలలేకపోతోంది.



"ఈ విధంగానయినా మరోసారి మీ దర్శనభాగ్యం నాకు కలుగుతుంది"

నవ్వుతూ అన్నాడు.

చటుక్కున తల తిప్పి అతని కళ్ళలోకి చూసింది లాలిత్య.

అతని కళ్ళలో

ప్రేమలాలిత్యం.

అనురాగ సంకేతం.

ప్రణయ భావనల మధుర సందేశం...

ఆమె బుగ్గలలో కెంపులు మెరిసాయి.

లజ్జాన్విత వదనాన్ని క్రిందికి దించుకుంటూ.. మను సిగ్గుల లేమొగ్గలు రాల్చింది లాలిత్య.

విజిటింగ్ కార్డ్ ఒకటి ఆమెకు అందించాడు విశాల్.

* * *

కాలింగ్ బెల్ రింగ్ అయింది.

విశాల్ వెళ్ళి తలుపు తెరచాడు.

ఎదురుగా—

లాలిత్య...

ద్విగుణీకృత అందంతో... సాక్షాత్కరించిన దేవతలా...

ఆ ముగ్ధమోహన రూపిణిని చూడగానే అతని నేత్రద్వయంలో విద్యుల్లతలు వెలిశాయి.

"కమిన్ ప్లీజ్..."

నవ్వుతూ లోనికి ఆహ్వానించాడు విశాల్.

అతని పెదవుల మీద విరిసిన అందమైన ఆ నవ్వు ఆమె మనసును అయస్కాంతంలా ఆకర్షిస్తుంది.

ఆ నవ్వంటే ఆమెకు ఎనలేని మక్కువ.

చిరునవ్వుల దివ్వెలు వెలిగే అందమైన అతని ముఖారవిందాన్ని తనివితీరా చూస్తూ అలాగే వుండిపోవాలన్న బలీయమైన కోరిక ఆమె మదిలో చోటు చేసుకుంది.

అతని వెనకాలే లోనికి నడిచింది లాలిత్య.

లోనికి అడుగుపెట్టగానే... ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి అచేతనురాలయింది లాలిత్య.

కలయో... వాస్తవమో.. తేల్చుకోలేని సందిగ్ధావస్థలో మాటలు రాక... మూగబొమ్మలా నిలబడిపోయింది.

తరువాత... మెల్లగా తెలివి తెచ్చుకొని.. విభ్రాజిత నేత్రాలతో చూసింది.

ఎదురుగా

ఈజిల్ మీద...

ఓ అద్భుత మధురదృశ్యం...

అది

ఓ హృదయ మందిరం...

ఆ మందిరంలో

విమీలిత నేత్రాలతో... చిరునవ్వులు చిందిస్తూ... ఓ సుందర స్త్రీమూర్తి.

ఆమె...

లాలిత్య...

ఆ చిత్రం చూడగానే లాలిత్య కళ్ళు వింతగా మెరిశాయి.

ఆమె హృదయం ఆనందంతో గంతులు వేసింది.

గభాలున తల త్రిప్పి అతని వంక చూసింది.

ఆ విస్ఫారిత విస్ఫూర్జిత హరిణ వీక్షణ దృక్కులలో.. సంతోష సంరంభ వుత్సాహానందోద్వేగ మధుర తలపుల క్రీనీడల జాడలు...

ఆమె వంకే చూస్తూ... చిలిపి నవ్వులు రువ్వుతూ హుందాగా నిలబడి వున్నాడు విశాల్.

యిరువురి చూపులు కలుసుకున్నాయి.

ఆ చూపుల కలయికలో

ప్రేమోద్వేగపు మధుర భావనలు...

ప్రేమైక జీవుల ప్రణయ బాసలు..

* * * *



మందు

రాధనడిగాడు చంద్రం.

"నాంతులని డాక్టర్ దగ్గరకెళ్లావ్ కదా. ఏం వేసుకోమన్నాడు?"

"నువ్వొప్పుకుంటే పసుపుతాడు లేదంటే వురితాడు వేసుకోమన్నాడు" ఆవేశంగా చెప్పింది రాధ.



ఈ వారం జోక్ మాస్టర్

- కె.వి.ఎస్.ఎస్. ప్రభాకరరావు (రాచపల్లి)

ప్రేమ చిత్తడిలో తడిసి ముద్దవుతూ... ప్రేమను తింటూ.. ప్రేమను త్రాగుతూ... ప్రేమను శ్వాసిస్తూ.. యుగాలను సహితం క్షణాల్లా గడిపివేయడం మొదలుపెట్టారు విశాల్... లాలిత్య...

బీచ్.. పార్క్... రెస్టారెంట్.. ఐస్ పార్లర్... ఎక్కడ చూసినా ఆ యిద్దరే.

ఒకరిని చూడకుండా ఒకరు క్షణమైనా వుండలేరు. యిద్దరూ కలుసుకొని స్వీట్ నథింగ్స్ చెప్పుకోనిదే... యిద్దరికీ నిద్రరాదు.

ఒక్కో రోజు గడుస్తుంటే.. యిరువురి నడుమ పెనవేసుకుపోయిన ప్రేమ బంధం... ప్రగాఢ బంధం కాసాగింది.

అలాంటి తరుణంలో.

ఒకరోజు..

యథాప్రకారం విశాల్ యింటికి వెళ్ళింది లాలిత్య.

ఆమె వెళ్ళేసరికి తలుపులు మూసుకొని వున్నాయి.

కాలింగ్ బెల్ నొక్కే వుద్దేశంతో చేతిని ముందుకు చాపింది లాలిత్య.

సరిగ్గా అదేక్షణంలో... లోపలనుండి వినిపించిన మాటలు ఆమెను నిశ్చేష్టను చేశాయి.

అంతే—

షాక్ తగిలిన దానిలా... తటాలున చేతిని వెనుకకు తీసేసుకుని అచేతనంగా నిలబడిపోయింది.

"ప్రేమ పేరుతో నన్ను ట్రాప్ చేశావు... నీరూపం చూసి మోసపోయాను. నీ మాయమాటలు నిజమని భ్రమసి నీ వలలో చిక్కాను.. ఫలితంగా నీ ప్రతిరూపాన్ని నా గర్భంలో మోస్తున్నాను. నన్ను పెళ్ళాడతానని నమ్మాను. కాని నీ నిజస్వరూపమేమిటో యిప్పుడే తెలిసింది. యింతవరకూ నేనే ప్రాణం అన్నట్లు మెదిలి నీ మోహపు దాహం తీర్చుకున్నావు. ఈ రోజు మరో నన్నెలాడి నీ వలలో చిక్కేసరికి.. నా ప్రేమ విషమై పోయిందన్నమాట... హు.. నిలాంటి నయవంచకుడిని వూరకే విడిచిపెడతానని అనుకోకు. నీ నిజస్వరూపమేమిటో నీ కొత్త ప్రియురాలికి చెప్పనిదే యిక్కడనుండి వెళ్ళను..."

ఆవేదన.. ఆవేశం... ఆక్రోశం... సమ్మిళితమైన ఓ అపరిచిత స్త్రీ కంఠం...

"బెదిరిస్తున్నావా...?"

నిర్లక్ష్యంతో కూడిన విశాల్ కంఠస్వరం...

"కాదు... హెచ్చరిస్తున్నాను.."

"ఆల్ రైట్... నీకెంత డబ్బు కావాలో చెప్పు..."

"డబ్బు దేనికి?"


"యిన్నాళ్ళూ నువ్వు నాకందించిన సుఖం ఖరీదు...'

ఆ తరువాత మాటలు వినలేకపోయింది లాలిత్య.

బడబాగ్నుల జడివాన కురిసినట్లు.. దావానలం పెల్లుబికినట్లు.. అధః పాతాళానికి కృంగిపోతున్నట్లు... విలవిలలాడిపోయింది లాలిత్య.

"విశాల్ యింతటి మోసగాడా...!"

తన సున్నిత మనసును వుక్కు పిడికిళ్ళతో నలిమివేస్తున్నట్లు బాధపడింది.





## వయసు

ప్రొడక్షన్ తగ్గిపోవటంతో జీతాలు యిస్తూ అన్నాడు మేనేజర్—

"ఈ నెల జీతం సగంమంది వుద్యోగులకే యిస్తాము. అయితే మీలో ముప్పయి అయిదు సంవత్సరాలకి పైబడినవాళ్లు ముందుకు రండి—"

"మగాళ్లే వచ్చారు. మరి ఆడవాళ్లు?" అడిగాడు మళ్లా.

"మేమంతా వచ్చేనెల తీసుకునేందుకే నిర్ణయించుకున్నాం" ఖచ్చితంగ చెప్పారు స్త్రీలు.

—పోలాసి రమేష్‌బాబు
(హైద్రాబాద్)

'ఆడదాన్ని ప్రేమకు వెలకట్టి.. వెలయాలిగా మార్చే యిలాంటి నయవంచకులను ఏంచేసినా పాపం లేదు...'

ఆమె నేత్రద్వయంలో.. రుధిర జీరలు..

రోషాగ్నులు ముప్పిరిగొనగా... ఎగిసిపడే ఎదతో.. కపిరేగిన నాగులా బుసలుకొడుతూ భర్తృవ తలుపు బ్రతోసుకుని... లోనికి అడుగుపెట్టిన లాలిత్య.. కళ్ళెదుట కనిపించిన దృశ్యాన్ని చూసి కట్టెలా బిగుసుకుపోయింది!

సుడిగాలిలా .. అకస్మాత్తుగా దూసుకొచ్చిన లాలిత్యను చూసి చకితుడయ్యాడు విశాల్.

విస్మయంతో అతని భృకుటి ముడివడింది.

శిలలా నిలబడిపోయిన ఆమె నేత్రద్వయంలో.. కన్నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి.

"వాట్ హాపెండ్ లాలిత్యా...!?"

ఆమె మ్లానవదనాన్ని వీక్షిస్తూ అడిగాడు విశాల్.

లాలిత్య మాట్లాడలేదు.

పెల్లుబికే దుఃఖాన్ని అణచుకో ప్రయత్నిస్తూ తర్జని ముందుకు చాపింది.

విషయం క్షణంలో అర్థమయిపోయిందతనికి.

"సంభాషణ అంతా విన్నావా..?"

"వూ.."

"విని.. నన్ను అపార్థం చేసుకున్నావు కదూ..."

"వూ.."

ఆమె కళ్ళనుండి జాలువారిన కన్నీటి జలపాతాలు ఆమె నున్నని చెక్కిళ్ళ మీదుగా క్రిందికి జారుతున్నాయి.

అతని పెదవుల మీద చిరుదరహాసం మెరిసింది.

'అపార్థం చేసుకోవడంలో నీ తప్పేమీ లేదు లాలిత్యా. నీకు తెలిసింది నేనొక చిత్రకారుడినన్న విషయం మాత్రమే. కాని. నీకు తెలియని విషయం మరొకటి వుంది. అదేమిటంటే.. నేను రేడియో ఆర్టిస్టుని కూడా. వచ్చేనెల రేడియోలో నా ప్రోగ్రాంవుంది. అందుకోసం రికార్డ్ చేయబడిన నాటిక ఎలా వచ్చిందో చూద్దామని... యిప్పుడే కేసెట్ ఆన్ చేసి వింటున్నాను. యింతలో నువ్వు వచ్చావు..."

అసలు విషయం చెప్పాడు విశాల్.

క్షణం క్రితం తన మనసులో చోటుచేసుకున్న టెన్షన్ నుండి యింకా తేరుకోని లాలిత్య.. వికసించిన వదనంతో.. విస్ఫారిత నేత్రాలతో.. యింకా 'ప్లే' అవుతున్న కేసెట్ వంక అలాగే చూస్తూ నిలబడిపోయింది.

సకుటుంబంగా చదువుకోడానికి
చక్కని కాలక్షేపానికి
ఆంధ్రభూమి
సచిత్ర మాస పత్రిక
ఆంధ్రభూమి మాస పత్రిక
చదవడం మీ ఉత్తమాభిరుచికి
నిదర్శనం

పోస్టుద్వారా చిత్రకళ నేర్చుకోండి!
Shanti Chitra Correspondence Course Centre * Vargal *
శాంతి చిత్ర
కరస్పాండెన్సు కోర్సు సెంటర్, (Regd)
వర్గల్ – 502 279
మెదక్ జిల్లా – (ఆం.ప్ర)
ప్రియమైన కళాభిమానులారా!
ఆంధ్రప్రదేశ్ స్టేట్ టెక్నికల్ బోర్డు వారు నిర్వహించే డ్రాయింగ్ లోయరు, హాయ్యర్ పరీక్షలకు పోస్టుద్వారా శిక్షణ పొందండి!
కళాధ్యాపకునిగా, పత్రికా చిత్రకారునిగా, కమర్షియల్ ఆర్టిస్టుగా, కార్టూనిస్టుగా మీ జీవితాన్ని కళామయం చేసుకోండి!
వివరాలకు రెండు రూపాయల M.O. తో సంప్రదించండి!
Note: ఏడవ తరగతి పాసైన ప్రతీవారూ ఈ కోర్సుకు అర్హులే!
~ప్రిన్సిపాల్